క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మకు పూజలు

దొర్నిపాడు: మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో వెలసిన మూలపెద్దమ్మకు భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాము నుంచే మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. గాజులు, నిమ్మకాయలు, చీరలు, పిండి వంటలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బాధిత రైతులకు పరామర్శ

దొర్నిపాడు: మండలంలోని డబ్ల్యూ కొత్తపల్లె గ్రామంలో మాధవరెడ్డి, తానేష్‌రెడ్డి, జయమ్మ, రామకృష్ణ, ప్రసాద్, శివ,సుబ్బరాయుడుకు చెందిన ఏడు గడ్డివాములు శనివారం దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని బాధిత రైతులను ఆదివారం పరామర్శించారు. ప్రస్తుతం గ్రాసం కొనుగోలు చేసుకోవాలన్నా ఎక్కడా దొరకడం లేదని రైతులు తెలిపారు. బాధితలకు అండగా ఉంటామని హామీనిచ్చారు.

స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

నంద్యాల టౌన్: రక్తదానంపై అపోహలు వీడి ప్రజలు స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నర్మదా, మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ మాధవి, మధు చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యుడు జూపల్లి రాకేష్ తెలిపారు. ఆదివారం మధు చిన్నపిల్లల ఆసుపత్రి, నంద్యాల ఐఎంఏ సంయుక్త అధ్వర్యంలో మధు చిన్నపిల్లల ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 14 మంది రక్తదానం చేశారు. డాక్టర్ మహమ్మద్, మనోహర్ రెడ్డి, సతీష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలి

నంద్యాల(అర్బన్): బిల్లు ఇచ్చిన 14రోజుల లోపు వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ డి2 ఏఈ రామయ్య తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు బిల్లులు చెల్లించకపోతే అపరాధ రుసుముతో చెల్లించాల్సి వస్తుందన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి అపరాధ రుసుము నుంచి మిహాయింపు పొందాలని కోరారు.

ఐదేళ్లలో అన్ని వర్గాలకు మేలు



పడిగెపాడులో ప్రచారం చేస్తున్న సిద్ధార్థరెడ్డి

ఉయ్యాలవాడ : ఐదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా మేలు చేకూర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఆ పార్టీ ఆళ్లగడ్డ నాయకులు సిద్దార్థరెడ్డి, ఎంపీ పోచా సోదరుడు రాధాకృష్ణారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని పడిగెపాడు, సుద్దమల్ల గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు హసానమ్మ, రామమద్దిలేటిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, మాబుసాహెబ్, ముసాని శివానందరెడ్డి పాల్గొన్నారు.

సర్వాయిపల్లె, నర్సిపల్లెలో..



నర్సిపల్లెలో ఓటు అభ్యర్థిస్తున్న పోచా శృతి

చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మవద్దని, ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని సర్వాయిపల్లె, నర్సిపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌లు సరాబు ఉమ, పల్లె గురుప్రసాద్‌రెడ్డి, నాయకులు వెంకటశివారెడ్డి, గిరిధర్‌బాబు, దుత్తల మీనాక్షి, పోచా రాధమ్మ పాల్గొన్నారు.

శిల్పా రవిని గెలిపించండి



కానాలలో ప్రచారం చేస్తున్న రమాదేవి

నంద్యాల(అర్బన్) : వైఎస్సార్‌సీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థిగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి గెలిపించాలని మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి సతీమణి రమాదేవి కోరారు. ఆదివారం సాయంత్రం మండలంలోని హైస్కూల్ కొట్టాల, కానాల గ్రామాల్లో స్థానిక నాయకులు జగదీశ్వరరెడ్డి, శేఖర్‌రెడ్డితో కలిసి ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. సర్పంచ్ దూదేకుల బావమ్మ, ఎంపీటీసీ రంగారావు, దూదేకుల కాశీం, తిరుపతిరెడ్డి, సుబ్బనర్సయ్య, నాగన్న, మధుబాబుగౌడ్, శంకర్, ఫారూక్, అక్రమ్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, వెంకటరాముడు, సింగరయ్య పాల్గొన్నారు.

నివాళి

ఉయ్యాలవాడ : స్థానిక సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఖాతా వెంకటరెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి గ్రామానికి చేరకుని వెంకటరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.



చాగలమర్రిలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి



నేలంపాడు గ్రామంలో రోడ్ షోకు హాజరైన ప్రజలు

పగటి వేషగాళ్లు వస్తారు.. జాగ్రత్త

- ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి
- చాగలమర్రి మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



చిన్నబోధనంలో మాట్లాడుతున్న బిజేంద్రారెడ్డి

చాగలమర్రి: ఎన్నికల వచ్చాయంటే చాలు.. వారికి ప్రజలు, ప్రజా సమస్యలు గుర్తుకొస్తాయి. అంతవరకు వారి ఉనికే ఉండదు కానీ.. ఇలాంటి సమయంలో తాము అవి చేస్తాం.. ఇవి ఇస్తాం.. అని మాయ మాటలు చెప్పి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు.. అలాంటి పగటి వేషగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని తిప్పనపల్లె, చిన్న భోదనం, పెద్ద భోదనం, రాంపల్లె, నేలంపాడు, నగళ్ళపాడు, గొట్లూరు, కలుగొట్లపల్లె, మల్లెవేముల తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్ రెడ్డితో కలిసి ఎన్నికల రోడ్ షో, బహిరంగ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల వేళ టీడీపీ నాయకులు ఇచ్చే హామీలను నమ్మొద్దని ప్రజలను కోరారు. ఈ ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశారని, అర్హత ఆధారంగా మాత్రమే సంక్షేమ పథకాలు అందజేశారని చెప్పారు. పల్లెల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తిప్పనపల్లె, చిన్న భోదనం, పెద్ద భోదనం గ్రామాల్లో రూ.2.70 కోట్ల అభివృద్ధి పనులు, రూ.24 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందించామన్నారు. నేలంపాడు, రాంపల్లె, ఆవులపల్లె వాసులకు రూ.1.30 కోట్ల అభివృద్ధి పనులు, రూ.13.50 కోట్ల సంక్షేమ పథకాల ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమా చేశామని వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్‌లు యామా నర్సమ్మ, ముడియం శివమ్మ, నేట్ల మహేశ్వరి, ఈదుల సరోజమ్మ, ఉప సర్పంచ్ నరేష్ సింహారెడ్డి, నరసింహారెడ్డి, రఘురామిరెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, నారపురెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, దస్తగిరి, శేషు రమేష్, జి.గణేష్‌రెడ్డి, ఎంపీటీసీలు పత్తి నారాయణ, నరసింహులు, బేబమ్మ, ఆశీర్వాదమ్మ, సర్పంచ్ దద్దనాల షరీఫ్, ఉప సర్పంచ్‌లు షేక్ మహమ్మద్ సోహెల్, వెంకటసుబ్బారెడ్డి, ఓబులేసు, మాజీ సర్పంచ్‌లు రమణారెడ్డి, ఎ.జగదీశ్వరరెడ్డి, స్వామిరెడ్డి, వెకంట్రామిరెడ్డి, ముడియం చిన్న నాయుడు, యామ నరసింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, చిన్న రాముడు, ఈదుల మల్లారెడ్డి, జ్యోతిరెడ్డి, బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో గంగుల సుదర్శన్‌రెడ్డి



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న గంగుల అవంతికా రెడ్డి



రుద్రవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ: సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంగుల సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన సద్దాం కాలనీ లో ప్రచారం నిర్వహిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో కాపీలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మళ్లీ గెలిపించాలని అభ్యర్థించారు. సింగం వెంకటేశ్వర్‌రెడ్డి, ఆజాద్, నజీర్ ఉన్నారు.

➡ జరగనున్న ఎన్నికల్లో ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్పాలని గంగుల అవంతికా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రూరల్ మండలం బత్తలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన గంగుల బిజేంద్రారెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి ఉన్నారు.

రుద్రవరం: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, గంగుల సారికారెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, నాయకులు గంగిశెట్టి తిమ్మయ్య ఓటర్లను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఇటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొల్లం పుల్లయ్య,కమ్మా సింహం, జాకీర్, నంబర్‌వన్ వుశేని, తెలుగు బాలి, కేసీ నరసింహుడు, బైరి శంకర్, శీను, మోహన్, గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, వెంకటేష్, బాలీశ్వరెడ్డి, హరినారాయణ, సుభాన్, రహిమాన్ ఉన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 5వ వార్డు, ముల్లాన్‌పేట టీడీపీ నాయకులు



2వ వార్డు టీడీపీ నాయకులతో మోహన్‌రెడ్డి



ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో పార్టీలో చేరిన 1వ వార్డు టీడీపీ నాయకులు



పార్టీలో చేరిన 10వ వార్డు టీడీపీ నాయకులు



ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులు

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని శిల్పా నివాసంలో ఆదివారం 5వ వార్డు కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్, ఎన్‌టీఆర్ షాదీఖానా కమిటీ మెంబర్ లాల్‌బాషా ఆధ్వర్యంలో వార్డుకు చెందిన టీడీపీ నాయకులు ఫిరోజ్, అస్లాం, సోహెల్, అషు, బాబు, అవైస్, మాబు జైలాన్, పల్లి, ముర్తుజాబై, ఇర్ఫాన్, అబ్దుల్లా, కృష్ణ, జైలాన్‌బాబు, అల్తాఫ్, దుబ్బ, అరిఫ్, అసిన్, చోటు, హుసేన్, అస్లామ్, శ్రీనాథ్, మహేష్, కేశవ, షఫి, అల్తాఫ్, వెంకట సాయి, జహీర్‌తో పాటు 60 కుటుంబాలు, ముల్లాన్‌పేటకు చెందిన నాయకులు అహమ్మద్ ఉశేన్, మదార్ ఆధ్వర్యంలో ఇర్ఫాన్, అబ్బాస్, నాయక్, అబీబ్, అహమ్మద్, సటహెల్, ఇమ్రాన్, వసీం, పాసి, మునవర్, జవీద్, అస్లాం, షరీఫ్‌ను శిల్పా మోహన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

➡ ఒకటో వార్డు హరిజనవాడకు చెందిన 250 మంది టీడీపీ నాయకులు దాల్‌మిల్ అమీర్, ప్రశాంత్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే.. 2వ వార్డు కౌన్సిలర్ సాధిక్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు బాబుల్, హారున్, సోహెల్, చోటు, మాబు, అలి, అఫ్జల్, ఇబ్రహీం, అక్రమ్, దస్తగిరి, మన్సూర్‌ను శిల్పామోహన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. 10వ వార్డు మాజీ కౌన్సిలర్ కత్తి శంకర్, కౌన్సిలర్ మజీద్ నాయకులు ప్రదీప్, సుధీర్ ఆధ్వర్యంలో 150 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ నాయకులు సాయికుమార్, దుర్గాప్రసాద్, చిరు, సాయి, కిరణ్, కోటేష్, బాలు, సుధీర్, రజినికాంత్, ప్రవీణ్, సలీమ్‌కు శిల్పామోహన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆళ్లగడ్డ: పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు జయరాం గౌడ్‌తో పాటు సుమారు 50 కుటుంబాలు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి.గంగుల సుదర్శన్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.



వైఎస్సార్ నగర్ వాసులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నిరుపేదలకు నీడనిచ్చింది వైఎస్సార్



శిల్పా రవికి హారతి ఇస్తున్న మహిళలు

బొమ్మలసత్రం: ఇళ్లు లేని నిరుపేదలకు నీడనిచ్చింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఆయన అనంతరం ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ అధినేత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ శివారులోని నందమూరి గనర్, వైఎస్సార్ నగర్‌లో కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇన్‌చార్జ్ టీవీ రమణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేశారని, దీంతో కొత్తగా ఊర్లు వెలుస్తున్నాయన్నారు. గతంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి చొరవతోనే వైఎస్సార్ నగర్ ఏర్పాటైందన్నారు. ఇళ్లు లేని వేల మందికి ఇక్కడ ఇళ్లు నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. పట్టణంలోని పేదలకు మేలు జరిగిందంటే అది తమ హయాంలోనేనని, టీడీపీ వారికి చేసిందేమి లేదన్నారు. ఐదేళ్లుగా కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, చేయాల్సింది ఇంకా చాలా ఉందని, మరోసారి ఓటుతో ఆశీర్వదించి అభివృద్ధిని కొనసాగించుకుందామని చెప్పారు. వైఎస్సార్ నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ, అర్బన్‌హెల్త్ సెంటర్, సచివాలయాలు నిర్మించి పేద విద్యార్థుల కోసం కస్తూర్బా ఉర్దూ, జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలను అత్యాధునికంగా మార్చామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారావు, అన్వర్‌బాషా, అంకాలయ్య, వెంకటస్వామి శెట్టి, తిరుపతయ్య, ప్రసాద్ రెడ్డి, ఆచారి, రావమృష్ణారెడ్డి, నజీర్‌మాషా, జాకీర్ హుసేన్, గుర్రప్ప, శ్రీనివాసరెడ్డి, శివ, నరేష్ కుమార్, విజయ్‌కుమార్, నాగార్జున, రమేష్, రఘు, ఇమామ్, సోమశేఖర్, సాయికుమార్, కుమ్మరి శివ, హర్ష, భరత్, తేజ, రాఘవేంద్ర, బుడగ జంగం కృష్ణ, జమ్ములు, బాలయ్య, మౌలాలి, సుంకన్న పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రవిసింగారెడ్డి



ఓటు అభ్యర్థిస్తున్న శిల్పారెడ్డి

18వ వార్డు, ఎన్‌జీఓస్ కాలనీలో..

బొమ్మలసత్రం: పేద ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే తిరిగి ఆయనను గెలిపిస్తాయని ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డు ఎన్‌జీవోస్ కాలనీలో ఆదివారం కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచనతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. కౌన్సిలర్లు, మురళి, నారయణమ్మ, నాయకులు నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, జగదీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, గాలి రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రవి పాల్గొన్నారు.

16వ వార్డు, ఎస్‌బీఐ కాలనీలో..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే దమ్ము లేక టీడీపీ పొత్తులతో పోటీ పడుతుందని, వారి మాయ మాటలను ప్రజలు నమ్మరాదని శిల్పారెడ్డి కోరారు. పట్టణంలోని 16వ వార్డు ఎస్బీఐ కాలనీలో కౌన్సిలర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నంద్యాలను ఈ ఐదేళ్లలో జిల్లాగా మార్చి ఇక్కడే కలెక్టరేట్, మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి పట్టణాన్ని అభివృద్ధి చేసిన శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని మరోసారి ఓటుతో ఆశీర్వదించాలని కోరారు. వార్డు ఇన్‌చార్జ్ రమేష్, మాజీ కౌన్సిలర్ చింతా శ్రీనువాసులు, సుంకిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అశోక్ రెడ్డి, శంకర్ నాయక్, ప్రసాద్‌రెడ్డి, నాగేంద్ర, అల్లూరు ప్రసాద్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం రామచంద్రారెడ్డి, విష్ణుమోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పోలూరులో..

నంద్యాల(అర్బన్): సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కొనసాగించుకుందామని శిల్పారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని పోలూరు గ్రామంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతాప్, బాలచంద్రారెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఇక్బాల్, విజయ్, కలాం, కరీమ్, సుధాకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చాంద్ పాల్గొన్నారు.

ఐదేళ్లలో పథకాల ద్వారా రూ.25 కోట్ల లబ్ధి



యర్రగుంట్లలో ప్రచారం చేస్తున్న గంగుల



గంగుల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

శిరివెళ్ల: ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో నవరత్నాల ద్వారా ప్రజలకు రూ.25 కోట్ల లబ్ధి చేకూరిందని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకరరెడ్డి అన్నారు. ఆదివారం యర్రగుంట్లలో గడప గడపకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. అలాగే రూ. 2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి, గంగుల బిజేంద్రా రెడ్డిని రెండు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. అనంతరం పలువురు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేశారు. మాజీ సర్పంచు సత్తార్ ఆదిమ నాగిరెడ్డి మనుమడు సత్తార్ విజయరామిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకుడు నల్లగట్ల పెద్ద కొండయ్య ఆధ్వర్యంలో 53 కుటుంబాలు పారీలో చేరగా వీరికి గంగుల ప్రభాకరరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

- గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల ఏర్పాటు
- నాడు–నేడుతో మారిన పాఠశాలల రూపురేఖలు
- సచివాలయం, స్త్రీశక్తి, పొదుపు, ఆర్‌బీకే భవనాల నిర్మాణం
- సంక్షేమాభివృద్ధి కింద గ్రామస్తులకు రూ.26.82 కోట్ల లబ్ధి
- సంతోషంగా ప్రజలు

గోస్పాడు.. అభివృద్ధి చూడు



గ్రామంలో ఏర్పాటు చేసిన సచివాలయ భవనం



నూతన స్త్రీశక్తి, పొదుపు భవనాలు



మోడల్‌స్కూల్‌కు ప్రహరీ, పక్కన, సీసీ రోడ్డు ఏర్పాటు చేసిన దృశ్యం

గోస్పాడు: ఐదేళ్ల క్రితం వరకు కనీస వసతులకు నోచుకోని గ్రామాలు నేడు సకల సౌకర్యాలతో అలరారుతున్నాయి. మంచినీరు, విద్యుత్, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వైద్యం, పాఠశాలలను తీర్చిదిద్దడం, శ్మశనాల అభివృద్ధి, ప్రభుత్వ కార్యాలయాలతో నూతన శోభను సంతరించుకున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. మండల కేంద్రమైన గోస్పాడు గ్రామంలో కోట్లాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేశారు. గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, శ్రీ శక్తి, ఉపాధి హామీ పథకం కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించారు. పాఠశాలల అభివృద్ధి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతు పనులు చేపట్టారు. పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతో రోగులు జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం తప్పింది. ఇక కేవలం అర్హత ఆధారంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు.

సంక్షేమాభివృద్ధితో రూ.26.82 కోట్ల లబ్ధి...

సంక్షేమ పథకాలు ద్వారా గ్రామస్తులకు రూ.26.82 కోట్ల లబ్ధి చేకూరింది. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా వసతి, రైతు భరోసా, చేయూత, జగనన్న చేదోడు, తోడు, వాహన మిత్ర, ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ బీమా తదితర పథకాలలో ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద 7,136 మందికి రూ.20.24 కోట్ల ప్రయోజనం చేకూరింది. అలాగే ఇళ్ల స్థలాలు, విద్యా కానుక, విద్యార్థులకు ట్యాబులు, గోరుముద్ద, వైఎస్సార్ సంపూర్ణ పోషణ తదితర పథకాల ద్వారా పరోక్ష ప్రయోజనం కింద 2,451 మందికి రూ.6.12 కోట్లు లబ్ధి చేకూరింది. సచివాలయం, స్త్రీశక్తి, పొదుపు భవనాల పనులు పూర్తి కాగా రైతు భరోసా కేంద్రం నిర్మాణంలో ఉంది.

అభివృద్ధి పనులు ఇలా..

➡ గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాల్వల ఏర్పాటుకు రూ.1.10కోట్లు

➡ రూ.35 లక్షలతో సచివాలయ భవనం నిర్మాణం.

➡ రూ.54లక్షలతో నాడు–నేడు కింద మోడల్ స్కూల్ అభివృద్ధి

➡ రూ.34లక్షలతో కేజీబీవీలో వసతుల కల్పన

➡ రూ.11లక్షలతో డిపెప్ పాఠశాల అభివృద్ధి

➡ రూ.16లక్షలతో అంగన్‌వాడీ భవనాల ఏర్పాటు

➡ రూ.60 లక్షలతో స్త్రీశక్తి, ఉపాధి హామీ పథకం భవనాల నిర్మాణం

➡ శ్మశానాల అభివృద్ధికి రూ.49లక్షలు మంజూరు

పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయి



గ్రామంలో పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయి. గతంలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. జగన్ ప్రభుత్వ పాఠశాలలను పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి బాగు చేశారు. పల్లెటూరు విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లే పని లేకుండా నాణ్యమైన విద్యను అందించడంతోపాటు రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారు. అమ్మ ఒడి పథకంతో పాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, బూట్లు కూడా అందిస్తూ మేలు చేస్తున్నారు.

– నగేష్, గోస్పాడు

సమస్యలు తొలగాయి



సచివాలయం ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు జరుగుతున్నాయి. విద్యార్థులకు అవసరమైన ధ్రువ పత్రాలు, ప్రభుత్వ పథకాల పనులు ఊర్లోనే చేస్తున్నారు. అధికారుల చుట్టూ తిరిగే పని తప్పింది. గ్రామంలో కూడా సీసీ రోడ్లు, మురుగు కాల్వల ఏర్పాటుతో సమస్యకు పరిష్కారం లభించింది.

– సుబ్బారావు, గోస్పాడు

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

నంద్యాల(వ్యవసాయం): త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి స్వగృహంలో ఆవిష్కరించారు. శిల్పా మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన జ్ఞాన తెలుగు సూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థమయ్యే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సమితి సభ్యులు రవిశేఖర్‌రెడ్డి, మునిదాసు, వెంకటేష్, భాస్కర్, శేఖర్, పవన్, ప్రకాష్, నాగన్న, హరికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి తొలగింపు

నంద్యాల(న్యూటౌన్): పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కొనసాగుతున్న రఫీ, నాగరాజును తో ఎలాంటి సంబంధం లేదని, వారిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నరసింహులు, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్‌కుమార్ ప్రకటించారు. ఆదివారం నంద్యాలలో ఎం.శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అవకాశవాద వైఖరి కారణంగా బహిష్కరించినట్లు చెప్పారు. జునైద్‌బాషా, చౌడప్ప, మహమ్మద్, ఇర్ఫాన్, ఆనంద్, మౌలీషా, ఫరూక్, అల్లాబకాష్, యాకూబ్ పాల్గొన్నారు.